సంబురాల సంక్రాంతి

ఊట్కూరులో ముగ్గులు వేస్తున్న మహిళ, చిన్నారులు

భూత్పూర్ : ముగ్గు వేస్తున్న మహిళ

ధన్వాడ : కంసాన్‌పల్లిలో..

• మురిసిన పల్లె, పట్టణం • ఉత్సాహంగా ఎద్దుల బండ్ల ఊరేగింపు

మూడు రోజుల పాటు పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. వివిధ ప్రాంతాల నుంచి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు చేరుకోవడంతో ఇండ్లన్నీ కళకళలాడాయి. మహిళలు ఇండ్ల ఎదుట ఆకట్టుకునేలా ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి పూజలు చేశారు. చిన్నారులకు రేగిపండ్లు, పూలను తలపై పోశారు. పిల్లలు స్నేహితులతో కలిసి గాలిపటాలు ఎగురవేస్తూ ఉత్సాహంగా గడిపారు. పిండి వంటకాలు చేసి ఆరగించారు. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎద్దుల బండ్లు, వాహనాలను సుదరంగా ముస్తాబు చేసి ఊరేగింపు చేపట్టారు.

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 15

మరికల్ : టెక్నాటజీని తెలిపే ముగ్గు

మూసాపేట మండలంలోనని చక్రాపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు

నవాబ్‌పేట: కాకర్జాల పెరుమాళ్ల హనుమాన్ ఆలయం చుట్టూ ఎద్దుల బండ్ల ఊరేగింపు

జడ్చర్ల : ముగ్గులు వేస్తున్న యువతి

గోపుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

మంచిపల్లిలో గోపూజ

ధన్వాడ, జనవరి 15 : మండలంలోని మంచిపల్లిలో తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం రామాలయంలో గోపూజ నిర్వహించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థికసాయం

ధన్వాడ, జనవరి 15 : మండల కేంద్రానికి చెందిన సుస్మిత ఇటీవల ఎంబీబీఎ స్‌లో సీటు సాధించింది. పేద విద్యార్థిని కావడంతో మండలంలోని గున్ముక్లకు చెందిన యువ నాయకుడు గౌని ప్రవీణ్‌కుమార్ రెడ్డి బుధవారం సుస్మిత తండ్రి రామాంజ నేయులుకు రూ.10వేలు ఆర్థికసా యాన్ని అందజేశారు. కార్యక్రమంలో చక్రీ, సంద రవి, కురుమూర్తి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

దామర గిద్ద, జనవరి 15 : చేపల వేటకు వెళ్లి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని లక్ష్మీపూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై రాజు కథనం ప్రకారం మండంలోని లక్ష్మీపూర్‌కు పాండు(28) మంగ భూరం గ్రామ చెరువులో చేపలు పట్ట డానికి వెళ్లాడు. చాలా సమయ మైనా ఇంటికి రాక పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి మృతదేహాన్ని బయ టకు తీసి బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కోడి పందాలు ఆడుతున్న నలుగురు అరెస్ట్

కృష్ణ, జనవరి 15 : మండలంలోని గుడెబల్లూర్ పంచాయితీ పరిధిలోని వాసునగర్ శివారులో మంగళవారం కోడి పందేల స్థావరంపై ఎస్సై నవీద్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పట్టుబడిన వారి నుంచి రూ.3,800 నగదు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవం

కృష్ణ, జనవరి 15 : మండలంలోని క్షీరలిం గేశ్వర స్వామి రథోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతో కృష్ణ గ్రామం జనసంద్రమైంది. మాజీ ఎమ్మెలే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై నవీద్ బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి

శివుడు (ఫైల్)

మరికల్, జనవరి 15 : బతుకుదెరువు కోసం పట్నం వెళ్లిన వ్యక్తి బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన బుధవారం హైదరాబాద్‌లోని హైదర్‌గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మరికల్‌కు చెందిన గొల్ల శివుడు బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. బుధవారం కూలి పనికి వెళ్లి రోడ్డు దాటుతుండగా, కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

నారాయణపేట టౌన్, జనవరి 15 : పట్ట ణంలోని గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సిబ్బందికి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. గెలు పొందిన విజేతలకు హాస్పిటల్ వైద్యురాలు గీత, శస్త్ర చికిత్స నిపుణుడు విశ్వనాథ్ బహుమతులు అందజేశారు.

మిడ్జిల్ : ముగ్గుల వేస్తున్న మహిళలు

బహుమతుల ప్రదానం..

మిడ్జిల్, జనవరి 15 : సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంతోపాటు వాడ్యాల్, బోయిన్‌పల్లి, బైరంపల్లి, వేముల తదితర గ్రామాల్లో ఆలయాల వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. గెలు పొందిన వారికి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న వైద్యులు గీత, విశ్వనాథ్

విజేతలకు బహుమతులు అందజేత

మరికల్ : కప్ అందజేస్తున్న నిర్వాహకులు

నవాబ్‌పేట: ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

మరికల్, జనవరి 15 : సంక్రాంతిని పురస్కరిం చుకొని అప్పంపల్లిలో ప్రీమరీ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో సిండికేట్ జట్టు మొదటి స్థానం, నైట్ రైడర్స్ జట్టు రెండో స్థానంలో నిలిచాయి. వీరికి బహుమ తులు అందజేశారు. అలాగే మండలంలోని పెద్దచింతకుం టలో బుధవారం ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కుర్మన్న, చెన్నయ్య, రామాంజనేయులు, రాజు, శివ శేఖరులు, జగదీశ్, అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

దాయపంతులపల్లిలో క్రికెట్ టోర్నీ

నవాబ్‌పేట, జనవరి 15 : మండలంలోని దాయపంతులపల్లిలో సంక్రాంతి సందర్భంగా మాజీ సర్పంచ్ లలితా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. టోర్నీలో రాజు ఎలెవెన్ జట్టు విజేతగా నిలువగా, శ్రీకాంత్ ఎలెవెన్ జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, నారాయణ, తిరుపతయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్

• ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, జనవరి 15 : జిల్లాలో బాలికలు, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహిళలు, యువ తులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ మరేవిధంగా అయినా వేధింపులు, ఇబ్బందులకు గురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, గృహహింసకు గురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినులు రద్దీప్రదేశాలలో, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాలలో ఈవ్ టీజింగ్‌కు, లైంగిక వేధింపులకు గురైనా షీ టీమ్ పోలీసులను ఆశ్రయించాలన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాల విని యోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫొటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేధింపులకు గురైన వారు 8712670398 లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

• మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 15 : సమాజహితం కోసం ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని అన్నాసాగర్ రాజరాజేశ్వరి ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలి సి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా తాటికొండలో మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పునఃనిర్మించిన ఆంజనేయస్వామి ఆల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు లోపించకుండా ఉండాలంటే భక్తి భావం పెంచాలని కోరారు. మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి సొంత ఖర్చులతో వైభవంగా నిర్మించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు నర్సన్న, వెంకటేశ్వరమ్మ, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, గురు, శ్రీనివాసులు, దేవరాజ్, బాబు, బ్రహ్మయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 15 : కౌకుంట్ల మండలం అప్పంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ సర్పంచ్ రాజ్యలక్ష్మమ్మ కాలుకు గాయమై సర్జరీ చేయించుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాధితురాలిని పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన విలేకరి కాంతారావు తల్లి కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గూడూరుకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు భాస్కర్ పది రోజుల కిందట మృతిచెం దాడు. వారి ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ నాయకుడు దండు రామ్మూర్తిని పరామర్శించారు. అక్కడి నుంచి గ్రామంలో నిర్వహించిన మహేందర్, భాస్కర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

డబుల్‌బెడ్రూంలను త్వరగా పూర్తి చేయాలి

• దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 15 : మండలంలోని మద్దిగట్ల, కొత్తూర్ గ్రామాల్లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్రూంలను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉంటే వెంటనే మంజూరు చేయిస్తానని కాంట్రాక్టర్‌కు హామీ ఇచ్చారు. పనులు పూర్తయిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని తెలిపారు.

డబుల్‌బెడ్రూం ఇండ్ల వద్ద మాట్లాడుతున్నఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

బ్రహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మిడ్జిల్, జనవరి 15 : మండలంలోని వెలుగొమ్మలలో చెన్నకేశవస్వామి బ్రహోత్సవాల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊర్కొండపేట ఆలయ జాతర బ్రహోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆలయ నిర్వాహకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు అల్వాల్ రెడ్డి, సాయిలు, సంపత్‌కుమార్, గౌస్, వెంకటయ్య, శివప్రసాద్, సత్యనారాయణ, రాములు, చెన్నయ్య, శ్రీధర్, బాబా, దాసు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ..

జడ్చర్ల, జనవరి 15 : మండలంలోని గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహోత్సవాలను ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వరకు నిర్వహించనున్నారు. బ్రహోత్సవాలకు సంబంధించి పోస్టర్‌ను మంగ భూరం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆలయం ఆవరణలో విడుదల చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం

• మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జనవరి 15 : క్రీడలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ మండలం సంగంబండలో నర్సిరెడ్డి స్మారకార్థం మంగళవారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నర్వ మండలం నాగిరెడ్డిపల్లిలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బండి గిరిక పోటీల్లో విజయం సాధించిన రైతులకు ఎమ్మెల్యే బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో బీ కేర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగబండలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నేటి నుంచి దరఖాస్తుల పరిశీలన

నవాబ్‌పేట, జనవరి 15 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దర ఖాస్తు చేసుకున్న ఆన్‌లైన్ దర ఖాస్తులను నేటి నుంచి అధికారులు పరిశీలిస్తారని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా కోసం వచ్చిన దర ఖాస్తులను 20వ తేదీ వరకు పరిశీలిస్తారని తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభల్లో చర్చించి మార్పులు, చేర్పులు చేపట్టి తుది జాబితా తయారు చేస్తారని తెలిపారు. దర ఖాస్తు దారులు గమనించాలని ఎంపీడీవో కోరారు.

నేటి నుంచి లబ్ధిదారుల గుర్తింపు

• నేడు జిల్లాకు రాష్ట్ర మంత్రుల రాక
• కలెక్టర్ విజయేందిర బోయి

వీడియోకాన్ఫరెన్స్‌లో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 15 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన చేప ట్టాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. బుధవారం ఆమె క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్, కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావుతో సమావేశం నిర్వహించారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రభుత్వం ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి ఈ నెల 21నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ముసాయిదా జాబితా ప్రదర్శించి చదివి ఆమోదం పొందాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనకు సంబంధించిన షెడ్యూల్ గ్రామాల్లో టాంటాం వేయించి ప్రచారం నిర్వహించాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలు నివృత్తి చేశారు. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టా దారులకు రైతు భరోసా అందుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించామన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సమావేశాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, క్రీడల నిర్వహణ అధికారి శ్రీనివాస్, గిరిజన అభివృద్ధిసంక్షేమ శాఖ అధికారి ఛత్రూనాయక్, డీపీఆర్వో శ్రీనివాస్, డీఎస్‌వో వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు రాష్ట్ర మంత్రులు..

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై ఈ నెల 16న మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

సౌత్‌జోన్ పోటీలకు పీయూ క్రికెట్ జట్టు

క్రికెట్ జట్టుతో పీయూ అధికారులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 15 : సౌత్‌జోన్, ఆలిండియా పోటీలకు పాల మూరు యూనివర్సిటీ క్రికెట్ పురుష జట్టు బుధవారం బయలుదేరి వెళ్లింది. తమిళనాడులోని మద్రాసులో ఈ నెల 16 నుంచి 21 వరకు జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ట్రాక్ సూట్, క్రికెట్ యూనిఫాం అందించారు. సత్తా చాటి పాల మూరుకు మంచి పేరు తీసుకురావాలని కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సురేశ్, అర్జున్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కోచ్‌లు అబ్దుల్లా, ఆబిద్, క్రీడా విభాగం సిబ్బంది మన్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై సమీక్ష

జడ్చర్ల, జనవరి 15 : ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై బుధవారం జడ్చర్లలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్రెడ్డి మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. 21నుంచి 24వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను గ్రామసభ ఆమోదం తీసుకుంటలని వివరించారు. ప్రతి అధికారి వారికి కేటాయించిన గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సమావేశంలో తాసీల్దార్ బ్రహ్మం గౌడ్ ఎంపీడీవో విజయ్ కుమార్, ఏవో గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జైపాల్‌రెడ్డి స్మారక అవార్డులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 15 : కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి పురస్కరించుకొని స్ఫూర్తి స్మారక అవార్డుల ప్రధాన నోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు జేపీఎ నోఈ చైర్మన్ కేఎస్ రవి కుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ సమీపంలోని జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించే కార్యక్రమానికి మాజీ శాసన మండలి సభ్యుడు యాదవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర వుతారన్నారు.

కొండన్న మరణం తీరని లోటు

మక్తల్, జనవరి 15 : సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి కొండన్న మరణం తీరని లోటని కార్మిక సంఘాల నేతలు, పలువురు రాజకీయ నాయకులు అన్నారు. అనారోగ్యంతో మంగళవారం ఆయన మృతిచెందడంపై సంతాపం తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సీపీఐలో పనిచేస్తూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. బుధవారం మక్తల్ మండలం దాసరి దొడ్డిలో కొండన్న అంత్యక్రియలను నిర్వహించారు.

ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

బాలానగర్, జనవరి 15 : ఈతకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై తిరుపాజీ కథనం ప్రకారం.. బోడ జనంపేటలో ఉండే తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రమేశ్(45) గ్రామ శివారులోని దుందుభీ వాగులోకి ఈతకు వెళ్లాడు. తాగిన మైకంలో వాగులోని నీటిలో మునిగి మృతిచెం దాడు. మృతుడి కుమారుడు సాయికృష్ణ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.